క్లుప్తంగా

వాసవీ కపుల్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నూతన కమిటీని అభినందిస్తున్న సభ్యులు

నకిరేకల్ : పట్టణంలో వాసవీ కపుల్స్ క్లబ్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు. అధ్యక్షులుగా తేలుకుంట్ల రాజు, శోభారాణి, ఉపాధ్యక్షులుగా కందగట్ల బాలాజీశ్వేత, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళ వెంకన్న హైమావతి, కోశాదికారిగా బ్రహ్మదేవర వేణు, స్వప్న ఎన్నికైనట్లు ఆ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి తెలిపారు. నూతన కార్యవర్గాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, ప్రతినిధులు వీరవెల్లి రఘునాథ్, బచ్చు శ్రీనివాస్, ఉప్పల సంతోష్‌కుమార్, పారేపల్లి రవి అభినందించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగమణి



నియామకపత్రం అందుకుంటున్న నాగమణి

నల్లగొండ : పట్టణానికి చెందిన నాగమణిరెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందుకున్నారు.

పట్టణ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య



నల్లగొండ : పట్టణానికి చెందిన నాంపల్లి భాగ్య మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు ఆమెకు మంగళవారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ

నల్లగొండ టౌన్ : టీఎస్‌జీఓ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పట్టణంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డా. కళ్యాణ్‌చక్రవర్తి, డా.కేస రవి, డా.వేణుగోపాల్ రెడ్డి, డా.కృష్ణకుమారి, డా.గీతావాణి, డా.అరుంధతి, జే.శేఖర్‌రెడ్డి, గౌస్, విజయ్‌కృష్ణ, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, సైదులునాయక్, భాస్కర్, ఫోరమ్ అధ్యక్షుడు సాయి శశాంక్‌రెడ్డి, కార్యదర్శి వెంకటపతి, మహబూబ్‌అలీ, గోవిండ్‌నాయక్, అనురాధ, ముబిన్ పాల్గొన్నారు.


వైభవంగా చర్చి వార్షికోత్సవం



వేడుకలో మాట్లాడుతున్న వేముల పుష్ప

కేతేపల్లి : మండలంలోని భీమవరం గ్రామంలో గల ఏసు తిరుహృదయ చర్చి 102వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక చర్చి ఫాదర్ జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జిల్లాలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ మత గురువులు, మత కన్యలు, ఏసు భక్తులు పాల్గొన్నారు. ఈ పార్థనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లగొండ డయాసిస్ బిషప్ ధమన కుమార్ తన సందేశాన్ని ఇచ్చారు. వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో నాయకులు నరేందర్‌యాదవ్, చర్చి కమిటీ ప్రతినిధులు కిల్‌బిస్, శౌరీ లు, అనిల్, జయరాజు, మెల్కిరాజు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేస్తున్న వన్‌టౌన్ సీఐ

నల్లగొండ టౌన్ : ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మార్చి 2న నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కుంచం కావ్య, ఎంఏ సైఫ్, మారుపాక కిరణ్, స్పందన, సిరి, సాయి, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ : వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వడదెబ్బపై తీసుకోవాలిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎండలో బయటికి వెళ్లకుండా ఉండాలని, వెళ్లాల్సి వస్తే టోపీ ధరించాలన్నారు. వడదెబ్బ తగలకుండా నీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. ఎండలు ఉన్న సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండి సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని సూచించారు. ఉపాధిహామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్యలపై వివరించారు. అనంతరం కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణవేణి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ: విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సుధారాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యకు మాత్రమే సమాజాన్ని మార్చే శక్తి ఉందన్నారు. విద్యార్థినులు మనోధైర్యం కోల్పోరాదన్నారు. చదువునే నమ్ముకుని పరీక్షలు మంచిగా రాసి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, మహిళా పీఎస్ సీఐ కరుణాకర్, గోనారెడ్డి, నర్సిరెడ్డి, దస్రూనాయక్, వెంకట్‌రెడ్డి, శిల్ప, అరుణ, కవిత, తస్లీమ్, వెంకన్న, అన్సారీలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న ఎస్పీ

అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుచరిత, డీఎస్పీ భిక్షపతిరావు, ఇతర అధికారులు

నల్లగొండ టూటౌన్ : ప్రజల్లో అవగాహన, అప్రమత్తతతో ఎయిడ్స్‌ను నివారించవచ్చని డాక్టర్ సుచరిత అన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి అధ్యక్షతన ఎయిడ్స్‌పై రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణలో మంగళవారం తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ భిక్షపతిరావు, తెలంగాణ స్టేట్ ఎన్‌ఎస్‌ఎస్ యూత్ ఆఫీసర్ నరసింహగౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతూ.. సుఖవ్యాధులు, హెచ్‌ఐవీ, లైంగిక హింసపై విద్యార్థులకు వివరించారు. ఎయిడ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన, నైతిక విలువలు పెరగడంతో ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టవచ్చన్నారు. తెలంగాణ నార్కో టిక్స్ బ్యూరో డీఎస్పీ భిక్షపతిరావు మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, వివిధ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

కేతేపల్లి : శివరాత్రి ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలను మంగళవారం నిర్వాహకులు ముస్తాబు చేశారు. మండలంలోని గుడివాడ గ్రామంలోని శ్రీపార్వతి రాజరాజేశ్వరి దేవాలయం, ఇనుపాముల గ్రామంలో శ్రీపచ్చల పార్వతీసోమేశ్వర స్వామి దేవాలయ, కేతేపల్లిలోని శంభులింగేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

నార్కట్‌పల్లి : మహాశివరాత్రి వేడుకలకు మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని చెర్వుగట్టులో గల శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయం, జువ్విగూడెం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, ఏపీ లింగోటంలోని శివాలయం, గోపాలయపల్లిలో శ్రీవారిజాల వేణు గోపాలస్వామి ఆలయంలోని శివాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. చెర్వుగట్టులో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఆధికారి నవీన్‌కుమార్, ఆయా ఆలయాల చైర్మన్‌లు తెలిపారు.



నార్కట్‌పల్లిలోని శివాలయంలో ఏర్పాట్లు..

ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

నకిరేకల్ : పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, మామిడి తోరణాలు, కలశస్థాపన, రుద్రహోమం, మంత్రపుష్పము నీరాజనం వంటి కార్యక్రమాలు ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కందాల ప్రవీణరత్నారెడ్డి, కొండ వెంకన్నగౌడ్, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, గీత, సత్యసాయి మందిర ప్రతినిధులు సోమయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : రుద్రహోమం నిర్వహిస్తున్న ఆలయ పాలకవర్గం

తిప్పర్తి : మండలంలోని రామలింగాలగూడెంలో గల శ్రీమార్కండేయ స్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు సిద్ధమైంది. ప్రతి శివరాత్రికి ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర జరనుంది.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి



నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

చిట్యాల : వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తాగునీరు, ఉపాధిహామీ పథకంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అవసరమైన చోట మోటార్లను అద్దెకు తీసుకొని నీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో పనిచేసే చోట కూలీలకు తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జయలక్ష్మి, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యం, ఏపీఓ శ్రీలత, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ ఉమేష్, ఎంపీఓ సుధాకర్ నాయక్, ఏపీఓ యాదగిరి, ఏఈ అరుణ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



సేవాలాల్ జయంతి సభలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పక్కన మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, గిరిజన సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని గడియారం సెంటర్‌లో మంగళవారం సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధికి సేవాలాల్ చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థులతో పాటు మహిళలు బంజారా పాటలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ ప్రవీణ్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్, వంగూరి లక్ష్మయ్య, శ్రీనివాస్, అంగోత్ భగవాన్‌నాయక్ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో స్వచ్ఛత కార్యక్రమం



కార్యాలయంలో కంప్యూటర్లు శుభ్రం చేస్తున్న సిబ్బంది

నల్లగొండ : స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రతి వ్యక్తి, ఉద్యోగి తన బాధ్యతగా భావించాలని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) డివిజనల్ మేనేజర్ సుబీన్‌కుమార్ అన్నారు. మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక కార్యాలయ ప్రాంగణంలో సంస్థ ఉద్యోగులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగి స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కేఎస్‌కే ప్రసాద్, బిల్లా శ్రీనివాసరావు, సుమలత, పవన్‌కుమార్, కుసుమ, కాశిరెడ్డి, అదిమళ్ల శంకర్, రాము, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మర్రిగూడ : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎస్‌ఐ మునగాల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లెంకలపల్లి గ్రామంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వినోద్, హుస్సేన్, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

విత్తనాలు మొలకెత్తేలా చూడాలి

శాలిగౌరారం : గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న నర్సరీల్లో వందశాతం విత్తనాలు మొలకెత్తేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని వల్లాలలో ఏర్పాటు చేసిన నర్సరీని మంగళవారం ఆమె సందర్శించి మాట్లాడారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఆమె వెంట ఏపీఓ జంగమ్మ, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పాదయాత్ర

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం నుంచి చెర్వుగట్టు వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. నియోజకవర్గం గతం కంటే అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. బుధవారం చెర్వుగట్టులోని శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, గ్యార వెంకటేష్, సిలివేరు యాదయ్య, చాపర రవి, మాదగోని శ్రీనివాస్, వంపు రాంచరణ్, వనపర్తి శ్రీను, కుక్కడపు వెంకటేష్, రామిడి సంతోష్, వంగూరు మల్లేష్, కొమ్ము మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

మర్రిగూడ : విద్యార్థులు పట్టుదలతో చదివితే పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణుడు, పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. మంగళవారం మండలంలోని యరగండ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్

గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ వినియోగదారులు సిలిండర్లను గిడ్డంగి నుంచి తీసుకెళ్తే గరిష్ట చిల్లర ధరపై రిబేటు అడిగే హక్కు ఉందన్నారు. గ్యాస్ డీలర్లు సిలిండర్ల సరఫరాలో జాప్యం చేయకూడదన్నారు. అనంతరం ఆయన ప్రజలకు వినియోగదారుల హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, వినియోగదారులు ఉన్నారు.

ప్రతి కార్మికుడికి పెన్షన్ అందించాలి

మునుగోడు : అర్హులైన ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం పెన్షన్ అందించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగే సైదులుగౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి, పల్లె శంకర్ గౌడ్, లాలయ్య, చాపల శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నల్లగొండ టౌన్ : గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలోని పేదలకు కూడా ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 6న సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలతో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇండ్లు స్వాధీనం చేయాలన్నారు. మార్చి 10న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో లబ్ధిదారులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎండీ.సలీం, కుంభం కృష్ణారెడ్డి, తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, లింగయ్య, బూతం అరుణ, గంగి నాగరాజు, సైదాచారి, నగేష్, గుండ నరేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మండలంలోని చెరువులను నింపాలి

మునుగోడు : బ్రాహ్మణవెల్లంల నుంచి మునుగోడు మండలానికి కాల్వలు ఏర్పాటు చేసి మండలంలోని చెరువులను ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోని నీటితో నింపాలని అక్షర ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కోడి రాములు మంగళవారం కోరారు. కనీసం చెరువుల్లో నీరు నింపితే రైతుల ఇబ్బందులు తీరనున్నాయని అన్నారు.

బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని గెలిపించాలి

నకిరేకల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు అప్పం అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

కేతేపల్లి : మూసీ కుడికాల్వ పరిధిలో మండలంలోని భీమారం గ్రామంలో ఎండిపోతున్న వరి పొలాలను కాల్వ ఏఈ మమత మంగళవారం పరిశీలించారు. మూసీ కుడికాల్వకు చివరి ఆయకట్టుగా ఉన్న భీమారం గ్రామంలో 9వనంబర్ డిస్ట్రిబ్యూటరీ కింద సాగు చేసిన భూములకు నీరు సక్రమంగా అందక వరిపంట ఎండిపోతుంది. ఈ నేపథ్యంలో రైతులు ఫిర్యాదు మేరకు ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆమె వెంట రైతులు బడుగుల నరేందర్, జిల్లెల యాదగిరి, గోపాల్, మధు, వేణు, రమేష్ ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న అశోక్

చిట్యాల : తనకు దొరికిన బంగారు బ్రాస్‌లేట్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్. హైదరాబాద్‌కు చెందిన గుర్రం గణేష్ సోమవారం చిట్యాలలో ఓ శుభకార్యానికి వచ్చి భువనగిరి రోడ్డులో గల పూజిత సెలూన్‌లో షేవింగ్ కోసం వచ్చాడు. ఈ సందర్భంలో అతడి చేతికి ఉన్న బంగారు బ్రాస్‌లేట్ (సుమారు మూడున్నర లక్షల విలువ గలది) అనుకోకుండా ఆ సెలూన్‌లో పడిపోయింది. గమనించిన షాపు యజమాని అశోక్ బ్రాస్‌లేట్‌ను తీసి భద్రపరిచాడు. అనంతరం మంగళవారం ఉదయం బ్రాస్‌లేట్‌ను గణేష్‌కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు.

హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలి

నకిరేకల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని టీయూపీఈటీఏ రాష్ట్ర అధ్యక్షుడు మాదగోని సైదులుగౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాలల్లో ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఆయన వెంట సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

నల్లగొండ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం ఉమ్మడి ఏపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీవీఎస్ ఫణికుమార్, మేకల జానారెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూల రవీందర్‌ను గెలిపించాలని ప్రచారం

నల్లగొండ : ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను గెలిపించాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్‌కుమార్, సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్, సురేందర్‌నాయక్, వినోద్‌చారి, శ్రీనివాస్, పరశురామ్ పాల్గొన్నారు.

కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం

మునుగోడు : మండలంలోని చెరువులను బి వెల్లంల, ఉదయసముద్రం ప్రాజెక్టుల నీటితో నింపుతానని రెండు రోజుల ముందు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం కాల్వ పనులు ప్రారంభింపజేశారు. ఉదయ సముద్రానికి సమీపంలో ఉన్న మునుగోడు మండలంలోని రత్తిపల్లి, పులిపలుపుల, బీరేల్లిగూడెం గ్రామాల రైతులు గత ఆదివారం ఎమ్మెల్యేను కలిసి కాల్వ తవ్వించి తమకు నీరు మళ్లించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సోమవారం అధికారులను పంపి కాల్వ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి మంగళవారం సొంత డబ్బులతో జేసీబీలను ఏర్పాటు చేయించి పనులు ప్రారంభింపచేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

బహుమతులు అందజేత

నార్కట్‌పల్లి : ప్రతిఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప, మండల విద్యాధికారి నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంస్థ (స్వాన్) ఆధ్వర్యంలో ఈ నెల 11న మండలంలోని అన్ని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాన్ టాలెంట్ టెస్ట్–2025లో ప్రతిభను కనబరిచిన వారికి స్థానికంగా ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప, ఎంఈఓ నర్సింహ బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాములు, స్వాన్ నిర్వాహకులు మామిళ్ల సత్తిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గూడూరు అంజిరెడ్డి, ఉదయ్‌కుమార్, యాదగిరి, విద్యార్థులు తదితరులున్నారు.



బహుమతులు అందజేస్తున్న వేముల పుష్ప

స్వపరిపాలన దినోత్సవం

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. - సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో..



నార్కట్‌పల్లి : తొండల్‌వాయి ప్రభుత్వ పాఠశాలలో..



మర్రిగూడ : సెయింట్ మేరీ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



చిట్యాల : వెలిమినేడు విజయవాణి హైస్కూల్‌లో..



నకిరేకల్ : శ్రీసరస్వతి పాఠశాలలో..



కేతేపల్లి : కొత్తపేటలో..